


విద్యాబోదన ఆహ్లాదకరంగా ఉండాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



# భూపాలపల్లి బైపాస్ రోడ్డు ఉన్నట్టా.. లేనట్టా?

గత ప్రభుత్వంలోనే రూ.114.6కోట్ల నిధులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవ చూపాలి



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పారిశ్రామిక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి కి గత ప్రభుత్వంలోనే బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరి అయ్యాయి.ఒక పక్క సింగరేణి మరోపక్క జెన్కో లాంటి పరిశ్రలు ఉండటంతో వివిధ ప్రాతంతాల ప్రజలు ఇక్కడికి ఉద్యోగ రిత్యా రావటం జరిగింది.భూపాలపల్లి పట్టణంలో సుమారు లక్ష జనభా కలిగి ఉంది.దీంతో భూపాలపల్లి రోడ్లు జనాలతో రద్దిగా తయార్యరయ్యింది. పెరుగుతున్న జనభాకు అనుగూనంగా పట్టణం అభివృద్ధి చెందే విధంగా బైపాస్ రోడ్డు రావలసిన ఆవశ్యకత ఉంది.దానికి అనుగూనంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బైపాస్ రోడ్డుకు రూపకల్పన చేయడం జరిగింది. అంత లోనే అసెంబ్లి ఎన్నికలు రావడం ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి చెందడం జరిగింది.ప్రస్తుత గవర్నమెంట్ లో భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మార్గం ఉందా లేదా అనే డైనామాలో భూపాలపల్లి ప్రజలు ఉన్నారు. గత ప్రభుత్వంలో 22 కిలోమీటర్లు,100 ఫీట్ల వెడెల్పుతో ఉండే విధంగా ప్లాన్ చేశారు. దానికి సంబందించిన రూ. 114.6కోట్ల నిధులను కూడా మంజూరి చేయడం జరిగింది. అదే విధంగా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి నుండి పనులు ప్రారంభించి అక్కడి నుండి భూపాలపల్లి మండలం గుడాడ్‌పల్లి శివారు మీదుగా అన్‌సాన్ పల్లి,గొర్లవేడు గ్రామాల మద్య నుండి కాశీంపల్లి శివారు నుండి సిఆర్ నగర్ ప్రధాన రోడ్డుకు అను సందానం చేసే విధంగా ప్రణాలికలు అప్పటి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రణాళికలు తయారు చేశారు. నూతన ప్రభుత్వం రావడంతో వాటి కదలికలు కనిపించడం లేదని అనుకుంటున్నారు. ఈ బైపాస్ రోడ్డు వేయడం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాధాల ను నివారించవచ్చు ఇటీవలే కాలంలో ఓవర్‌లోడుతో మంజూర్ నగర్లో గల సింగరేణి ఆసుపత్రి వద్ద బస్సు కోసం వేచిచూస్తున్న ప్రయాణికలపై లారీ దూసుకెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అదే విధంగా గతంలో కూడా ఇసుక బొగ్గు లారీలతో ప్రయాణికుల రద్దీతో ఇబ్బంది గా ఉండేది.లారీలతో అనేక మంది రోడ్డు ప్రమాధంలో మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి తరుణంలో భూపాలపల్లి కి బైపాస్ రోడ్డు అనేది అత్యంత అవసరంగా ఉంది. గత ప్రభుత్వంలో చేసిన ప్లానింగ్ ప్రకారం భూపాలపల్లికి బైపాస్ రోడ్డు వేసే విధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవ చూపి ప్రభుత్వం దృష్టికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి బైపాస్‌రోడ్డు పనులు ప్రాంభించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్ఎంపి, పిఎంపిలపై దాడులు ఆపాలి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** గ్రామీణ స్థాయిలో వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలపై దాడులు ఆపాలని ఆర్ఎంపి, పిఎంపిల సంఘం రాష్ట్ర కార్యదర్శి పసునూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గత రెండు మాసాలుగా తమపై దాడులు చేస్తున్నారని గురువారం జనగామలో ర్యాలి నిర్వయించి కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ర్యాలీ రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ వరకు సాగింది. కలెక్టరేట్ ముందు భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పసునూరి సత్యనారాయణ మాట్లాడుతూ గత 70,80 ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నామన్నారు. తాము ప్రభుత్వ నుండి ట్రైనింగ్ పొందామని, పాథమిక వైద్యం మాత్రమే చేస్తూ రోగులకు సేవలందిస్తున్నామన్నారు. కానీ అధికారులు ఇటీవల రెండు మాసాల నుండి దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, సర్టిఫికెట్స్ లేవని, అనుమతులు లేవని దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నకిలీ టాక్టర్ల మాదిరగా తాము కాదని, ఎంతో భయం, భక్తితో రోగులకు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అధికారులు తమపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. దాడుల్ని ఆపాలని ఈ నెల 16వ తేదీ వరకు వివిధ రూపాల్లో తమ ఆందోళనలు వెలిబుచ్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపిల సంఘం రాష్ట్ర నాయకులు బాలరాజు, జిల్లా అధ్యక్షులు వెంకటాచారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను బడిలో చేర్పించాలి




డిఇఓ రామారావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మహబాదు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా తొర్రూరు మండలంలోని అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నదని, గ్రామాలలో ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలు అంగన్ వాడీ కేంద్రాలలో పేర్లను నమోదు చేసుకోవాలని, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరాలని ఆయన తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల లోనే ఏకైక డిజిటల్ స్థాయి తరగతులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మన అమ్మాపురం ప్రాథమిక పాఠశాల అని, కావున ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకొని తమ పిల్లలను మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకే తమ పిల్లలను పంపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము, గ్రామ ప్రత్యేక అధికారి, ఉన్నత పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు, పిఎస్ హెచ్ఎం మురళీక్రిష్ణ, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ

## విచారిస్తున్న రైల్వే పోలీస్‌లు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** నాగర్సోల్ నుండి నర్సాపూర్ వెళ్తున్న నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో బుధవారం మధ్యరాత్రి దోపిడి జరిగింది. స్టేషన్ఘనపూర్ మండలం నష్కల్ పెద్ద పెండ్యాల మధ్యలో కొందరు వ్యక్తులు దోపిడికి పాల్పడి 20 తులాల బంగారం దొంగిలించినట్లు ఖాజీపేట రైల్వే పోలీసులు తెలిపారు. విజయవాడకు చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మరో 10 నిమిషాల్లో ఖాజీపేటలో ట్రైన్ ఆగే అవకాశం ఉండగా అర్ధరాత్రి 1 గంటల సమయంలో దొంగలు పలువురి వద్ద బంగారు ఆబరణాలు దొంగిలించి పారిపోయినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు. కాగా అదే రాత్రి జనగామ ఎసిపి భీమ్‌శర్మతో పాటు ఖాజీపేట రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. అర్ధరాత్రి వేల దోపిడి చైన్ స్నాచింగ్ జరగడం వరంగల్ ఉమ్మడి జిల్లాలో కళకలం లేపింది.

# పరామర్శ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** హైధరాబాద్ అపోలో ఆసుపత్రిలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నీలం మోహన్ స్వల్ప అస్వస్థతతో చికిత్స పొందగా గురువారం లింగాలఘణపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జనగామ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, మండల యూత్ అధ్యక్షుడు చీటకోడూరు సంపత్, మైనార్టి నేత అబ్బాస్‌లున్నారు.

# ఎంపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** భువనగిరి కాంగ్రెస్ పార్టి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టి మండల నాయకులు హైధరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన చామలను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూధన్‌రెడ్డి, చిలువేరు సంపత్, బృంగి శివకుమార్, ఏడెల్లి శ్రావణ్‌రెడ్డి, పలుచని రమేష్, మూడుకె కుమార్, ఏడెల్లి రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో మోదీకి గుణపాఠం చెప్పిన శ్రమజీవులు

## బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/హనుమకొండ:** కార్మిక కర్షక వ్యతిరేక విధానాలతో పాలన సాగించి ప్రజల జీవితాలతో చెలగాటమాడిన బిజెపి నేతృత్వంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక కర్షక శ్రమజీవులు తగిన గుణపాఠం చెప్పాలరని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు నల్ల చట్టాలను తెచ్చి రైతుల ఉసురు పోసుకుని వందలాది మంది ప్రాణాలు కోల్పోవడానికి కారకుడై మోడీకి రైతులు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలరన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అబద్ధాలు ప్రచారం చేసినప్పటికి గతంలో కంటే సీట్లు చాలా తగ్గి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బిజెపికి సొంత మెజారిటీ దక్కలేదన్నారు. ఎన్‌డిఎ కూటమి పార్టీలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్‌తో సహా ఇండియా కూటమి సీట్లు గణనీయంగా పెరిగి బలమైన ప్రతిపక్షం ఏర్పాడిందని, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజా పోరాటాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/సంగెం:** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పర్వతగిరి సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం సంగెం రైతు వేదికలో ఇన్‌పుట్ డీలర్లకు విత్తనాలు, ఎరువులు పురుగు మందులు అమ్మకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ, సీఐ మాట్లాడుతూ.. ప్రతీ డీలర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతీ డీలర్ షాపు పేరు ఇంటి నంబరు కలిగి ఉండాలన్నారు. స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్స్ వ్యవసాయాధికారితో సంతకం చేయించాలన్నారు. లైసెన్సులు అందరికీ కనపడే విధంగా షాపులో పెట్టాలన్నారు. స్టాక్ బోర్డు, ధరల పట్టిక సూచిక బోర్డు కనపడేలా ఉంచాలన్నారు. షాపులో ఉన్న విత్తనాలు, పురుగు మందులకు ఇన్వాయిస్‌లు, బిల్లులు కలిగి ఉండాలన్నారు. గడువు తేదీ దాటిన విత్తనాలు అమ్మకూడదాన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకున్న వెంటనే రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు అమ్ముతున్న వారి వివరాలు పోలీసులు, మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ గౌస్ హైదర్, సీఐ శ్రీనివాస్, ఏఓ యాకయ్య, ఎస్సై నరేశ్, ఏఈఈఓలు, డీలర్లు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మయ్య, జిల్లా మెంబర్ శ్రీనివాస్, సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

# జిఓ 57 ప్రకారం ఉద్యోగులు బదిలీలు, ప్రమోషన్స్ జరపాలి

## ఆదివాసీ టీచర్స్ ఫడరేషన్



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలినీ ఆదివాసీ టీచర్స్ ఫడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు మైపతి సంతోష్ కుమార్ కోరారు. గురువారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి డిప్యూటీ డైరెక్టర్ విద్య శాఖ వారికీ వినతి పత్రం అందజేశారు. ఏటీఎఫ్, ములుగు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, విద్య శాఖ వారు విడుదల చేసిన ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితా ను సవరణలు చేయాలి అని ఏజెన్సీ సీనియారిటీ లిస్ట్, నాన్ ఏజెన్సీ సీనియారిటీ లిస్ట్ వేరు వేరుగా తయారు చేసి విడుదల చేయాలి అని కోరడం జరిగింది. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు, ఐటీడీఏ పరిధిలో జిఓ నెంబర్ 57 ప్రకారం జరపలి అని కోరడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని యాజమాన్య పాఠశాలలో 5 వ షెడ్యూల్ చట్టం అనుసరించి స్థానిక ఆదివాసీ ఉద్యోగులతో మాత్రమే షెడ్యూల్ ప్రాంతం లో బదిలీలు, ప్రమోషన్లు జరగాలి అని సాధన కోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోరాటం కి సిద్ధం కావాలని ఆదివాసీ టీచర్స్ ఫడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రం డీడి పోచంకు అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని గోవిందరావుపేట లోని ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు కె రఘురాం అన్నారు. ఉదయం 8గంటలకు గౌరవ మండల విద్యా శాఖ అధికారి గొంది దివాకర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్‌ఎస్ గర్ల్స్ ఉపాధ్యాయులు, ఎంపిపిఎస్ గోవిందరావుపేట ప్రధానోపాధ్యాయులు కె రఘురాం పాఠశాల ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. బడి ఈడు పిల్లలను గుర్తించి సమీపంలోని పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని, స్వయం సహాయక సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయాలని ఐదు సంవత్సరాలు వయస్సుపై బడిన విద్యార్థులను గుర్తించి సమీపంలోని పాఠశాలలో చేర్పించాలని, పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం రెండు జతల యూనిఫాం మధ్యాహ్నం భోజనం రాగిజావ, డిజిటల్ క్లాస్ రూమ్ బోధన ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు మొదలైనవి అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో ఎంఈఓ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బడిబాటను గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎస్‌హెచ్‌జి సభ్యులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారం కర్ణ అధ్యక్షతన చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం అంశం మన భూమి మన భవిష్యత్ అనే నినాదంతో భూమి పునరుద్ధరణ ఎడారీకరణ కరవును తట్టుకోవడం అనే అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు. ఈ యాంత్రిక యుగంలో సాంకేతికపరమైన అభివృద్ధిలో మనం స్వార్థంతో ఆర్థికపరమైన అంశాలకు ప్రాధాన్యతమిస్తూ చెట్లను, గనులను, గుట్టలను ధ్వంసం చేస్తున్నామన్నారు. దీంతో సకల జీవుల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. మా పాఠశాలలో గత 30 ఏళ్లుగా పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో విరివిగా చెట్లు నాటడం, ప్లాస్టిక్ వాడకుండా ప్రజలను చైతన్యవంతం చేయడం వల్ల రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులచే జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో అనేక అవార్డులు పొందామన్నారు.



అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులచే చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన మత్స్య శాఖ చైర్మన్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వరంగల్ ఎంపిగా భారీ మెజారిటితో విజయం సాధించిన కడియం కావ్యకు గురువారం హన్మకొండ జిల్లా మత్స్య శాఖ కార్పోరేషన్ చైర్మన్ దారబోయిన ప్రణయ్ దీప్ ముదిరాజ్ హన్మకొండలో కలిశారు. ఈ సందర్భంగా కావ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రణయ్ దీప్ తో పాటు 56వ డివిజన్ కార్పోరేటర్ సిరంగి సునిల్ కుమార్, హన్మకొండ జిల్లా ఒబిసి కో ఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి గౌడ్, 56వ డివిజన్ మాజీ అధ్యక్షులు బీరం రవిందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి దూలం రాజు గౌడ్, న్యాయవాది కందుకూరి రజినీకాంత్, వల్లాల రాజు గౌడ్, శనిగరం అనిత, కందుకూరి మహేందర్,సాయిబాబా,,రమేష్, పవన్ కుమార్,వంటేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను కలిసిన రెడ్డి సంఘం నాయకులు



**ప్రజాపక్షం/హన్మ-కొండ టౌన్ :** వరంగల్ ఎంపీగా భారీ మెజారిటితో గెలిచిన కడియం కావ్యను హన్మకొండ లోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో రెడ్డి సంఘం నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి కావ్యను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు టిఆర్‌కే రెడ్డి,పోలేపల్లి బుచ్చి రెడ్డి, మండల కార్యదర్శి వెల్గటి రాజి రెడ్డి, గంగుల రాజి రెడ్డి,మారెపల్లి జయపాల్ రెడ్డి,పింగిలి అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బడిబాట ప్రారంభించిన ఎంపిటిసి




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో బడిబాటను హెచ్‌ఎం యాదయ్యతో కలిసి ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బడిబాట ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలలను బలోపేతం చేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఎంపీటీసీ మహ్మద్ మసూద్ అన్నారు. తదనంతరం బడిబాట ర్యాలీని ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటి, బాలకృష్ణ, రమణి, నరసమ్మ, మమత, పంచాయతి కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడి టీచర్లు వినోద, రమ, విజయ, వివో అధ్యక్షురాలు విజయలక్ష్మి , ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యూస్ పంపిణీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ కూతురు మహతి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ జ్యూస్‌ను పంపిణి చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆముదాల భూపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాజ నర్సయ్య, గంధమల్ల నరేందర్, జంగిటి సిద్దులు, షబ్బీర్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



## బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బూరుగడ్డ గ్రామానికి చెందిన తాటి శంకర్ 42 కుటుంబ సభ్యులతో గత కొన్ని సంవత్సరాల నుండి మియాపూర్ లో జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. 15 రోజుల క్రితం స్వగ్రామానికి కుటుంబ సభ్యులతో వచ్చాడు గురువారం రోజున ఉదయం తాటి శంకర్ కౌడిపల్లికి వెళ్ళొస్తానని చెప్పి బయలుదేరి కౌడిపల్లి లో పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ధర్మాసాగర్ చెరువు తూము వద్ద ప్రమాదవశాత్తు బైక్ పై నుండి క్రింద పడిపోయాడు కొన ఊపిరితో ఉన్న శంకర్ను 108 సహాయంతో నరసాపూర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు మృతుని కుమారుడు తాటి ప్రణీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## అన్న ప్రసాద వితరణ



**ప్రజాపక్షం/హన్మకొండ :** శ్రీ భద్రకాళి వీరబద్ర సేవా సమితి ఆద్వర్యంలో అమవాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గురువారం బాలసముద్రంలో నిర్వహించారు. గత ఐదు నెలలుగా ప్రతి అమవాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతృప్తిగా ఉందని, అవసరం అయిన వారికి ఆకలి తీర్చేందుకు ఒక్క పూట భోజనం అందజేసే సేవా కార్యక్రమాల వల్ల కొందరికి మేలు చేయవచ్చనే దృడ సంకల్పంతో 30 మంది సభ్యులం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు పిన్నా శివకుమార్ ఆలోచన మేరకు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విరాళం ఇవ్వగలిగే స్థోమత ఉన్న వారు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నట్లు వారు తెలిపారు.కాగా స్థానికంగా విధులు నిర్వహించే 10 మంది పాత్రికేయులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ముదావహం అని, ప్రతి నెల 200 మందికి అన్నదానం జరుపుతున్నామని,విరాళాలు ఇచ్చేందుకు మరికొందరు ముందుకు వస్తే మరింత ఎక్కువ మందికి అన్న ప్రసాద వితరణ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈఅన్నదాన కార్యక్రమంలో శ్రీధర్,ధనంజయ,మహేష్ తదితరులతో పాటు 30 మంది సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండల కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాలలో 1998–99 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్‌కు చెందిన తిప్పారపు సారంగపాణి, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలో తవ్వకాలపై పొంచి ఉన్న ప్రమాదం



**ప్రజాపక్షం/మల్హర్ :** మండల కేంద్రమైన తాడిచర్ల మానేరు ఒడ్డున ఉన్న భైరవ గుట్ట (బయ్యన్నగు) తవ్వకాలను నిలిపి "వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మానేరు ప్రవాహం తాడిచర్ల గ్రామంలోకి రాకుండ పెట్టని గోడ వలే నిలుస్తు గ్రామాన్ని రక్షిస్తున్న గుట్ట తవ్వకాలను నిలిపి వేయాలని పలువురు కోరుతున్నారు. తాడిచర్ల ఓసీపీలో బొగ్గు వెలికితీత పనులు దక్కించుకున్న కంపెనీ ఈ గుట్ట త్వవకాలు చేపడుతుంది. గతంలో కూడ ఇదే మాచిరిగా గుట్ట పై తవ్వకాలు చేపట్టడంతో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం కావడంతో పాటు జిల్లా, పురావస్తు అధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో తవ్వకాలను నిలిపి వేశారు. గతంలో పత్రికల్లో కథనాలు ప్రచురితం కాగ జిల్లా పాలనధికారి కూడ పరిశీలించి తవ్వకాలను నిలిపి వేయాలన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తు మళ్లీ తవ్వకాలు చేపడుతున్నారు. రెండు వందల ఏండ్ల పైన చరిత్ర కల్గిన ఈ గుట్టను ఇప్పటికే నామరూపాలు లేకుండ ధ్వంసం చేశారు. చరిత్రతో ముడిపడి ఉన్న గుట్ట తవ్వకాలు చేపడుతున్న అపాలని పలువురు కోరుతున్నారు. గుట్టను పూర్తిగ తొలగిస్తే మానేరు వరద ప్రవాహంతో తాడిచర్ల గ్రామానికి ప్రమాదం తప్పదని పలువురు బావిస్తున్నారు.

## గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను ఆపాలి

### జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ




**ప్రజాపక్షం/గణపురం :** గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్న ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు నడిగొట్టి రాములు అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి వ్యవస్థ ఇప్పుడు పుట్టలేదని ఈ విషయాన్ని ఐఎంఎ ఎన్ఎంసి వైద్యులు తెలుసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నామన్నారు. అలాంటి ఆర్ఎంపి పిఎంపీలను దెబ్బ తీసేందుకు ఐ టఎంఎ. ఎన్ఎంసి. వైద్యులు ఏకమై తమపై దాడులు చేస్తున్నారన్నారు. తమపై దాడులు చేస్తున్న డాక్టర్ల తల్లి దండ్రులు కూడా ఆర్ఎంపీ పీఎంపి డాక్టర్ల తో వైద్య సేవలు చేసుకున్న వారే అన్నారు. అది మరిచిపోయి ఆర్ఎంపీలపై దాడులు చేయడం సరి కాదన్నారు.చిన్న పల్లెటూరులో గ్రామస్తులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నామని దీంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. తమపై దాడులు చేయడం వల్ల తమ పొట్టలు కొట్టే వారవుతారని అన్నారు. తమకు ఐఎంఎ ఎన్ఎంసి వైద్యులు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. అలాంటిది తమపై దాడులు చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా దాడులు నిలిపివేసి మమ్ములను వైద్య సేవలు చేసుకునే విధంగా చూడాలన్నారు. తమ పొట్టల మీద కొట్టవద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విద్యాసాగర్, కూతురు రమణ,దౌడు రమేష్ ధనంజయ,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పడు సర్వే నెంబర్లతో 12 ఎకరాల భూమి పట్టా

### భూమి లేకుండా రైతుబంధు అకౌంట్‌లో...

### నాలుగు సంవత్సరాలు గడిచినా పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎకరానికి రూ. 5వేల చొప్పున రైతు అకౌంట్‌లో రైతుబంధు వేయడం జరుగుతుంది. అది అందరికి తెలిసిన విషయమే తెలంగాణ రాష్ట్రంలో రైతే దేశానికి వెన్నుముక అని అందువలన రైతు రాజు కావాలనే ఉద్దేశ్యంతో అప్పటి తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతుకు రైతుబంధు ఇచ్చుకుంటు వచ్చింది, కానీ విడ్డూరం ఏందంటే ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం తహసీల్దారు కార్యాలయంలో తప్పుడు సర్వే నంబర్లతో 12 ఎకరాల పట్టా చేయించుకున్న ఒక జూనియర్ అసిస్టెంట్ భూమి లేకున్న తప్పుడు సర్వే నెంబర్లు ఏర్పాటు చేసుకొని దాదాపు నాలుగు ఐదు సంవత్సరాల నుండి రైతుబంధు తీసుకున్నట్లు సమాచారం. అతనిపై ఇప్పటి వరకు ఏ తహసీల్దారు కూడా పర్యవేక్షణ చేయలేదని అందువల్లనే తప్పుడు పేపర్లు సృష్టించి ధరణి ద్వారా 12 ఎకరాల భూమిని పట్టా చేయించుకున్నట్లు సమాచారం. దీనిపై వెంటనే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి తప్పుడు సర్వే నెంబర్లతో 12 ఎకరాల భూమిని ఎక్కించుకున్న విఆర్ఏ ఇప్పుడు జూనియర్ అసిస్టెంట్ అతనిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు.

**పాసుబుక్కును రద్దు చేద్దామంటే ధరణి తీసుకోవడం లేదు : తహసీల్దారు**

ఈ విషయంపై తహసీల్దారును వివరణ కోరగా తప్పుడు సర్వే నంబర్లతో ఇంతకు ముందుకు తహసీల్దారు ఉన్న సమయంలో తప్పుడు సర్వే నెంబర్ సృష్టించి పాస్‌బుక్ చేయించుకున్నాడు. అది నాకు కొద్ది రోజుల క్రితం తెలిసింది. ఆ బుక్కులు రద్దు చేద్దామంటే ధరణి తీసుకోవడం లేదని, నాలుగు సంవత్సరాలుగా రైతుబంధు తీసుకున్న డబ్బులను రికవరీ చేస్తామని వారన్నారు. తప్పుడు పాస్ బుక్ సృష్టించిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు అన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో చేతిపంపుల ఏర్పాటు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మంగవాయి, పాత్రపురం, మహితాపురం కాలనీ, గ్రామాలలోని బాలవికాస కెనడా దేశం నుండి బాలవికాస సంస్థ మారుమూల నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ఎన్నుకుని బోరు చేతి పంపులు ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి కాఫేడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, కోఆర్డినేటర్ హనుమంతు యానిమేటర్ పద్మ, బాలవికాస ప్రతినిధి ప్రశాంత్, గ్రామ ప్రజలు ప్రారంభించారు. మారుమూల ప్రాంతంలోని వేసవికాలంలోని ప్రజల నీటి దప్పికను తీర్చిన బాలవికాస కాఫేడ్ సంస్థకు గ్రామ ప్రజలు, మహిళలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇసుక తోడేళ్ళు

### గోదావరి నదిలో ఇసుక మాఫియా అక్రమ దందా



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ములుగు జిల్లా లో విచ్చలవిడిగా సాగుతున్న ఇసుక దందా. పర్మిషన్‌ని మించి తోడుతున్న తోడేళ్లు లోడింగ్ ఛార్జిలా పేరిట వసూళ్ల పర్వం. పట్టించు కొని అధికార యంత్రంగం, అధిక లోడ్ వళ్ళ ధ్వసం అవుతున్న రోడ్లు ప్రమాదలకు గురి అయి ప్రాణాలు కోల్పోతున్న అమాయక ప్రజలు, రాత్రి పూట అధిక వేగం తో అడవి ప్రాంతంలో దూసుకు పోవడం తొ మృతువాత పడుతున్న వన్య ప్రాణులు, ఏకో జోన్ లో జోరుగా ఇసుక మాఫియా ముఠా ఆగడాలు, పటించుకొని అదికారులు మామూళ్లు తీసుకొని తమకు ఏమి పటనట్లు గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## విత్తన షాపుల తనిఖీలు



**ప్రజాపక్షం/ నర్సంపేట:** విత్తన డీలర్లు రైతులకు పూర్తి వివరాలతో బిల్లులు అందించాలి జిల్లా స్థాయి విత్తన టాస్క్‌ఫోర్స్, ఏడీఏ నగేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని విత్తన దుకాణాలను ఆకస్మీకంగా గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్ట్రర్లను, విత్తన నిల్వలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూవిత్తనాలు తీసుకోనే సమయంలో రసీదరు తప్పనిసరిగా తీసుకోవాలని, రసీద్, విత్తన ప్యాకెట్‌ను విధిగా భద్రపర్చకోవాలన్నారు. డీలర్లు కూడా రైతులకు పూర్తి వివరాలతో బిల్లును అందించాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను విక్రయించాలన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడీఏ సురేష్, సీడ్ కాండిఫికేషన్ అధికారులు వేణు, విజయ్, ఏఓ కృష్ణ కుమార్, ఏఈవోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిని పరామర్శించిన డిఎంహెచ్ఒ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు ఆదేశాల మేరకు సంరక్ష ఆస్పత్రిలో మూత్ర సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న బలగం మొగిలిని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. వెంకటరమణ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మొగిళి అందిస్తున్న చికిత్స పై సంరక్ష హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడారు. మొగిళి అందిచే సేవలో ఎలాంటి లోటు రాకూడదని కోరారు. అనంతరం మొగిళిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంరక్ష ఆస్పత్రి మేనేజర్ మెంట్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంరక్ష హస్పటల్ సిబ్బంది, బలంగా మొగిలి భార్య కొమురమ్మ, కుమారుడు సుదర్శన్‌లు ఉన్నారు.

## లైసెన్స్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు జరిమానా

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఇద్దరు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.2వేల జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8 మందికి రూ.5,900 జరిమాన విధించినట్లు తెలిపారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పణికరలో గురువారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో ఎస్సి కాలనీలో మాజీ సర్పంచ్ బీరు ఎల్లయ్య కుటుంబ సభ్యులు ఆరు బయట ఉండగా ఒక్కసారిగా విద్యుత్ వైర్ తెగి కింద పడింది. కరెంట్ షాక్ మాజీ సర్పంచ్ భార్య, కూతురు, చెల్లెలు, కొడుకులకు తగలగా వెంటనే అప్రమత్తమై తప్పించుకున్నారు. దీనితో ప్రాణ నష్టం తప్పింది. గ్యాస్ సిలిండర్ల వాహనం వెళ్లున్న క్రమంలో కాలనీలో కరెంట్ సరఫరా కోసం పెట్టుకున్న వైర్లు తగలడంతో ఆ ఉదుపులో కరెంట్ తీగలు ఒకదానికి ఒకటి తగిన ఒక్కసారిగా తెగి కింద పడ్డట్టు స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రోడ్డు ప్రమాదంలో గాయపడి హైధరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆలీంపూర్ గ్రామానికి చెందిన పొన్న కనుకయ్య గురువారం ఉదయం ఆసుపత్రిలో మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల బచ్చన్నపేటలో పని ముగించుకుని ఆలీంపూర్‌కు ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైధరబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కనకయ్య కుర్మ సంఘం చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. ఆయన అకాల మృతి సంఘానికి, కుటుంబానికి తీరనిలోటని సభ్యులు కొనియాడారు. మృతదేహాన్ని స్వగ్రామమైన ఆలీంపూర్‌కు తరలించి అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ ప్రైయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో 25 శాతం ఉచిత విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దర్మబిక్షం డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి లేని విద్యాసంస్థలపై అధికారులు స్పందించడం లేదన్నారు. అనుమతి లేని విద్యాసంస్థల్ని గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని, జిల్లా కేంద్రంలో నడుస్తున్న పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించే విధంగా చర్యలు చేపట్టాలని, అధిక ఫీజుల్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు.

## శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** అమవాస్య సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం బర్దిపూర్‌లోని ఆశ్రమంలో గురువారం జేష్ట అమావాస్య సందర్భంగా శనీశ్వరుడి జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శనిశ్వరుడికి వేద పండితుల మంత్రోచ్చనల మధ్య దుఃఖ కారకుడైన శని మహ భగవానుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## నేడు జగదేవ్‌పూర్ మండల సమావేశం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్ అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ యాదగిరి పేర్కొన్నారు, ఉదయం 11.30 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల పూర్తి నివేదికలతో సభకు హాజరుకావాలని కోరారు. అలాగే గౌరవ ఎంపిటిసిలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున హరిజనవాడ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లం ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిడు పిల్లలను బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో డ్రాపోటు పిల్లలు ఉండకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉచిత చదువు మధ్యాహ్న భోజనం డ్రెస్సులు పాఠ్యపుస్తకాలు నాణ్యమైన విద్య క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అభ్యసిస్తున్నారని పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిషన్ అంగన్వాడి టీచర్ పద్మ, గ్రామ కార్యదర్శి మమత దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సంజీవ్, గ్రామ మహిళా సంఘం లీడర్ హేమలత కవిత రాజు కారాబర్ శ్రీనివాస్,మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బోరుబావి ధ్వంసం గొడవలో రైతు మృతి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** ఓ మనిషికి మరో మనిషే శత్రువు అవుతుండు. మానవత్వం మరచి క్షణికావేశంలో మరో మనిసి మృతికి కిరణం అవుతున్నారు. అందరికీ అన్నం పెట్టే రైతన్నను మరో రైతన్నే పరోక్షంగా ప్రాణం తీసిండు. వివరాల్లోకి వెళ్తే... మద్దూరు మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన రైతు ఉప్పల పెద్ద కిట్టయ్య (70) వ్యవసాయ పొలం వద్ద ఉన్న తన బోరును మరో రైతు సుందరగిరి రాములు బుధవారం ధ్వంసం చేశాడు. అది తట్టుకోలేక ఉప్పల పెద్ద కిట్టయ్య గుండె ఆగి కింద పడడంతో తలకు బండ రాయి బలంగా తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ వ్యక్తి (ఉప్పల పెద్ద కిట్టయ్య) మృతికి సుందరగిరి రాములు కారణం అయినారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మృతిడిని సుందరగిరి రాములు ఇంటి ముందు గురువారం వేసి, ఉప్పల పెద్ద కిట్టయ్య కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మద్దూరు పోలీసులు రంగంలోకి దిగి మృతుని కుటుంబసభ్యులని సముదాయించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు చేర్యాలకు తరలించారు. మృతుని భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నామని మద్దూరు ఎస్ఐ షేక్ అహ్మద్ ఆలీ తెలిపారు. ఈ ఘటనలో బుధవారం నుండి గురువారం వరకు మృతిని శవంతో బేరసారాలు నడిచాయని, అది కుదరకపోవడంతోనే గురువారం మృతుడి శవంతో ఇలా గలాట చేశారని కొందరు గ్రామస్తులు తెలపడం కొసమోరుపు. ఏది ఎమైన ఒకరి మూర్కత్వానికి మరో నిండు ప్రాణం బలైపోయింది.

# మాకు హాస్టల్ వసతి కల్పించండి



**ప్రజాపక్షం/రేగోడు :** ఉన్నత పాఠశాల మోడల్ పాఠశాల లలో చదివే విద్యార్థులు దాదాపు 100 నుంచి 200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రేగోడు బిసి హాస్టల్ భవనం శిథిలంగా మారిందని అధికారులు తాళం వేశారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులను గత ఏడాది తాత్కాలికంగా పెద్ద శంకరంపేటకు మార్చేశారు. ఈసారి కూడా హాస్టల్ భవనం పనులు ప్రారంభించకపోవడంతో రేగోడు బిసి హాస్టల్ ఉన్నట్ల లేదా తొలగించారా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేగోడు బిసి హాస్టల్‌లో మండలంలోని ఆయా గ్రామాలు తండాల నుంచి నుంచి రేగోడు మోడల్ పాఠశాల ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు వసతి పొందేవారు హాస్టల్లోనే ఉంటూ చదువుకునేవారు. హాస్టల్ భవనం ప్రమాదంగా మారిందని విద్యార్థులను పెద్ద శంకరాపేటకు మార్చడంతో విద్యార్థులు ఇంటి నుంచి తిరుగుతున్నారు దీంతో పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. హాస్టల్ భవనం పూర్తయ్యేవరకు అధ్యభవనంలో లేదా రేగోడు ఉన్నత పాఠశాల అదనపు గదులలో నిర్వహించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఇంచార్జి వార్డెన్ ప్రశ్నించగా హాస్టల్ భవనం ప్రమాదకరంగా మారిందని విద్యార్థుల పెద్ద శంకరాపేటకు తరలించామని తెలిపారు. ప్రస్తుతం సిథిలంగా మారిన భవనాన్ని కూల్చేసి నూతన బోనం ఏర్పాటు చేస్తే యధావిధిగా హాస్టల్ కొనసాగుతుందని అన్నారు.

# రూ.3.11 లక్షల విలువ గల గుట్కాలు స్వాధీనం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్థానిక సుభాష్‌నగర్ హరిహర కిరాణాషాపులో దాడి చేసి 2.73 లక్షల విలువ గల గుట్కాలు స్వాధీనం చేసుకున్నట్లు గురువారం జరిగింది. వన్‌టౌన్ సిఐ లక్ష్మి బాబు ఆధ్వర్యంలో కిరాణ షాపులో తనిఖీలు చేపట్టి ప్రభుత్వం నిషేధించిన అంబర్, బ్లూబుల్ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని గుండ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే పట్టణంలోని కరీంనగర్ రోడ్ సంజీవయ్య నగర్ సిఎస్ఆర్ ఎంటర్‌ప్రైజేస్‌లో చీకోటి శ్రీనివాస్ గుట్కాలు విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు టాస్క్‌పోలీసులు దాడి చేసి 1.41.750 లక్షల విలువైన నిషేధిత గుట్కాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ లక్ష్మి బాబు మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలపాలు నిర్వహిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పిడిఎస్ రైస్, గ్యాంబ్లింగ్, జూదం, నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక వ్యాపారం , చట్ట వ్యతిరేక కార్యాకలపాలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.



## ఎంపి చామలను కలసిన కాంగ్రెస్ నేతల



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** భవనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డిని ధూల్మిట్ట, చేర్యాల మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు కాంగ్రెస్ పార్టీ భవనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అని ఆకునూర్ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్, కాంగ్రెస పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్‌లు అన్నారు. ఎంపీని కలిసిన వారిలో పీసీసీ ఎస్సిసెల్ కన్వీనర్ వచన్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## 18న సదరం శిబిరం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఈ నెల 18న సదరం శిబిరం ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి యందు నిర్వహించబడునని జిల్లా వైద్యాశాఖాధికారి తెలిపారు. సంబందిత స్లాట్స్ మంగళవారం 11వ జూన్ 2024న కేటాయించబడునని తెలిపారు. మీ సేవ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకొని హాజరు కావాలెనని జిల్లా ఆరోగ్యాధికారి కోరారు. సదరెం శిబిరమునకు హాజరగుటకు స్లాట్ బుకింగ్ రసీదు తప్పని సరని , ఏ రకమైన దివ్యంగత్వం అయితే ఉంటుందో , దానికి సంబందించిన స్లాట్ మాత్రమే నమోదు చేసుకోవాలని, ఆదార్‌కార్డు ,పాస్ ఫోటో ,సంబందిత మెడికల్ రిపోర్స్ట తప్పని సరని తెలిపారు.

## సిఇఐఆర్ ద్వారా పోగొట్టుకున్న చరవాణి లభ్యం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిఈఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఇటీవల ఓ బాధితుడు పోగొట్టుకున్న చరవాణిని శుక్రవారం పోలీసులు బాధితునికి అందజేశారు. మర్కూక్ మండల కేంద్రానికి చెందిన తలారి సురేష్ వారం రోజుల క్రితం తన చరవాణి జగదేవ్‌పూర్‌లో పోగొట్టుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బాధితుడు జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసు సిబ్బంది రమేష్ సిఈఐఆర్ పోర్టల్ యాఫ్‌లో చరవాణి వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన సెల్ పోను స్వాదీనపరచుకున్న అనంతరం శుక్రవారం బాధితునికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో చరవాణి అందజేశారు.

## జర్మనీలో రిక్రూట్ అయ్యే నర్సుల కోసం జర్మన్ భాషా శిక్షణ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** మన జిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులు టామ్‌కాం ద్వారా జర్మనిలో రిక్రూట్ అయ్యే నర్సుల కోసం జర్మని భాషా శిక్షణ కోసం ప్రత్యేక స్క్రినింగ్ ,ఎనోరోల్‌మెంట్ ధరఖాస్తులను చేసుకొనుటకు టామ్ కామ్ ద్వారా అవకాశము కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉపాధి అధికారి ఎ వందన ఆసక్తి గల అభ్యర్థుల టామ్ వెబ్‌సైట్ ,మోబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలని వీరు కోరుచున్నారు.www.temcom.telangana.gove in ay ఇట్టి అవకాశాన్ని సద్వినియోగము చేసుకోనగలరని తెలియజేయుచున్నారు.